విషజ్వరాల నియంత్రణకు బాధ్యతగా వ్యవహరించాలి

దామరచర్ల వైద్య శిబిరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్

- మిర్యాలగూడ ఎమ్మెల్యే బీఎల్ఆర్

దామరచర్ల, ఆగస్టు 1: గ్రామాల్లో విషజ్వరాల నియంత్రణకు వైద్యసిబ్బంది, అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సూచించారు. మండలకేంద్రంలో ప్రజలు విషజ్వరాల బారిన పడి అవస్థలు పడుతున్న క్రమంలో డీఎంహెచ్ఓతో చర్చించి ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. ఉదయం 6 గంటలకు ప్రారంభించాల్సిన శిబిరం 8 గంటలకు ఏర్పాటు చేయడంతో ఆయన అసంతృప్తిని వ్యక్తం చేశారు. గ్రామస్తులు ఉదయాన్నే వ్యవసాయ పనులమీద పొలాలకు వెళ్తారని 6 గంటలకే సేవలు ప్రారంభించాలని తెలిపినా సమయపాలన పాటించక పోవడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్యసిబ్బంది, గ్రామ కార్యదర్శులు కలసి విషజ్వరాలకు కారణమవుతున్న దోమల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ కేసా రవి, వైద్యాధికారి నాగేశ్వర్‌రావు, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీలు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన విత్తనాలను వాడాలి

- సీడ్ కార్పొరేషన్ చైర్మన్ సుకేత అన్వేశ్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న సుకేత అన్వేశ్‌రెడ్డి

మిర్యాలగూడ, ఆగస్టు 1: ప్రభుత్వం రైతులకు నాణ్యమైన విత్తనాలను అందిస్తుందని వాటిని వినియోగించుకోవాలని సీడ్ కార్పొరేషన్ చైర్మన్ సుకేత అన్వేశ్‌రెడ్డి అన్నారు. స్థానిక రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ, గిడ్డంగులను గురువారం ఆయన సందర్శించి రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్‌లో వస్తున్న నకిలీ విత్తనాలను పసిగట్టి వాటిని అధికారులు నిర్మూలించాలన్నారు. రైతులకుఇబ్బందులు లేకుండా వ్యవసాయాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, ముదిరెడ్డి నర్సిరెడ్డి, నూకల వేణుగోపాల్‌రెడ్డి, పాదిల శ్రీనివాస్, అర్జున్, అధికారులు సీహెచ్.కృష్ణవేణి, సంధ్యారాణి, ఆదినారాయణరెడ్డి, వినయ్‌నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలు ఏరూపంలో ఉన్నా నియంత్రించాలి

- 7 నుంచి గంజాయి వ్యతిరేక వారోత్సవాలు
- నల్లగొండ కలెక్టర్ నారాయణరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ నారాయణరెడ్డి, పక్కన ఎస్పీ శరత్ చంద్ర పవార్

నీలగిరి, ఆగస్టు1 : మాదక ద్రవ్యాలు ఏ రూపంలో ఉన్నా నియంత్రించాల్సిన అవసరం ఉందని నల్లగొండ కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. తన చాంబర్‌లో గురువారం ఎస్పీ శరత్‌చంద్రపవార్‌తో కలిసి జిల్లా స్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల నియంత్రణకు పోలీస్ శాఖ కృషి చేస్తున్నప్పటికీ జిల్లాలోని అన్ని శాఖలు సంపూర్ణ సహకారం అందించినప్పుడే అది సాధ్యమవుతుందన్నారు. ఈ నెల 7 నుంచి జిల్లా వ్యాప్తంగా జరిపే గం జాయి వ్యతిరేక వారోత్సవాల్లో భాగంగా కళాజాత బృందాలు, ర్యాలీలు, సమావేశాలు చేపట్టడంతోపాటు విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, 2కే రన్ నిర్వహించాలని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గంజాయిపై ప్రత్యేకంగా ఒక స్టాల్‌ను ఏర్పాటు చేయాలని చెప్పారు. ఎస్పీ శరత్‌చంద్ర పవార్ మాట్లాడుతూ రాష్ట్ర రాజధానికి నల్లగొండ సమీపంలో ఉన్నందున గంజాయి రవాణాకు అనుకూలంగా ఉందన్నారు. దీన్ని నియంత్రించేందుకు మిషన్ పరివర్తన్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. సమావేశంలో ఆదనపు కలెక్టర్ శ్రీనివాస్, ఆర్డీఓలు రవి, శ్రీ రాములు, డీఆర్‌డీఓ నాగిరెడ్డి, డీఎంహెచ్ఓ కల్యాణచక్రవర్తి, డీఈఓ భిక్షపతి, డీఐఓ దస్రూనాయక్, వ్యవసాయ శాఖ ఏడీ హుస్సేన్‌బాబు పాల్గొన్నారు.

ఈవీఎంల గోదాము తనిఖీ

నల్లగొండ : సాధారణ తనిఖీలో భాగంగా గురువారం కలెక్టర్ నారాయణ రెడ్డి కలెక్టరేట్‌లోని ఈవీఎంల గోదామును తనిఖీ చేశారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను పరిశీలించి పరిసరాలను కూడా చూశారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ఏఓ మోతీలాల్, ఎలక్షన్ డీటీ విజయ్, కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు.

నర్సింగ్‌భట్లలో భగ్గుమన్న భూ వివాదం

- కర్రలు, రాడ్లతో దాడి
- నలుగురికి తీవ్రగాయాలు
- 14 మందిపై కేసు

నీలగిరి, ఆగస్టు 1 : భూ వివాదం నేపథ్యంలో నలుగురు అన్నదమ్ముల్లో ముగ్గురు మరొకరి కుటుంబంపై కర్రలు, ట్రాక్టర్ రాడ్లతో విచక్షణ రహితంగా దాడి చేసుకోవడంతో తీవ్రంగా గాయపర్చారు. ఈ ఘటనలో సుమారు నలుగురికి తీవ్ర గాయాలు కాగా మరికొంతమందికి స్వల్పగాయాలయ్యాయి. వీరంతా నల్లగొండ ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతున్నారు. ఇరువురి ఫిర్యాదుల మేరకు నల్లగొండ రూరల్ ఎస్ఐ సైదాబాబు ఇరువర్గాలకు చెందిన 14 మందిపై కేసులు నమోదు చేశారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నల్లగొండ మండలం నర్సింగ్‌భట్ల గ్రామానికి చెందిన కారింగు వీరయ్యకు గ్రామంలో 64,65,66,68 సర్వే నంబర్లలో సుమారు 56.14 ఎకరాల భూమి ఉంది. ఇతడికి ఎల్లయ్య, రామయ్య, మారయ్య, పిచ్చయ్య కుమారులు ఉన్నారు. కొనేండ్ల క్రితం వీరు అన్నదమ్ములు అంతా తాళ్ల కొలతల ప్రకారం భూ పంపకాలు చేసుకున్నారు. ఇందులో కొంత వీరందరికీ సమభాగాలు కాకుండా ఇసుక వాగు ఉండడంతో భూముల స్వరూపాలను బట్టి హెచ్చు తగ్గులుగా పంపకం చేశారు. కాలక్రమేణా ఆభూములు సారవంతం కావడం, బాటలు, కాల్వలు సక్రమంగా లేకపోవడంతో నలుగురు అన్నదమ్ములు వారి కుటుంబాల సభ్యుల ఇటీవల సమాన భాగాలు చేయాలని పంచాయితీ నిర్వహించారు. కొన్నేండ్లుగా గ్రామంలో పెద్ద మనుషుల సమక్షంలో పలుమార్లు పంచాయితీ నిర్వహించారు. అక్కడ పరిష్కారం కాకపోవడంతో పోలీస్ స్టేషన్‌కు కూడా వెళ్లారు. అక్కడ కూడా ఏకాభిప్రాయం రాకపోవడంతో కోర్టుకు వెళ్లాలని పోలీసులు సూచనలు చేశారు. ఈక్రమంలో బుధవారం రామయ్య కుమారులు సైదులు, భిక్షం నాటు వేశారు. ఇది తెలిసినా మిగతా కుటుంబ సభ్యులు అదే రాత్రి వెళ్లి పంచాయితీలో ఉన్న ఎకరం 20 గుంటల భూమిని ట్రాక్టర్లతో దున్నీ చెడగొట్టారు. ఈ విషయం తెలిసి సైదులు, భిక్షం కుటుంబ సభ్యులు గురువారం రోజున అక్కడికి వెళ్లడంతో వారి మధ్య గొడవ జరుగగా వెంటనే కర్రలు, ట్రాక్టర్ల రాడ్లు తీసుకుని వచ్చి సైదులు, భిక్షం కుటుంబ సభ్యులపై విచక్షణరహితంగా దాడి చేశారు. అడ్డొచ్చిన మహిళలపై కూడా దాడి చేశారు. ఇరువురు వర్గాలు కూడా దాడి చేసుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. స్థానికులు వారిని విడిపించగా గాయలైన వారిని ఆసుపత్రికి తరలించారు. ఇరువర్గాల వారు ఫిర్యాదు చేయడంతో 14 మందిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ సైదాబాబు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME
I MALI SRINIVASA REDDY S/O. PRATHAPA REDDY (OLD NAME) R/O H.NO. 6-2-481, PLOT NO.39, SLN SWAMY COLONY, HYDERABAD ROAD NALGONDA TOWN AND DISTRICT, TELANGANA STATE. I HAVE CHANGED MY NAME AS **MALI SRINIVAS REDDY** S/o. MALI PRATHAPA REDDY (NEW NAME)

CHANGE OF NAME
I MALI SUSMITHA (OLD NAME) R/o. H.NO. 6-2-481, PLOT NO.39, SLN SWAMY COLONY, HYDERABAD ROAD NALGONDA TOWN AND DISTRICT, TELANGANA STATE. I HAVE CHANGED MY NAME AS **LOKASANI SUSMITHA** (NEW NAME)

PUBLIC HEALTH CHEMICALS
టెమీ ఫాస్ 50% EC, మలాతియన్ 50% EC, పైరిత్రమ్ 2% EC, డెల్టామెత్రిన్ 1.25% ULV, MLO ఆయిల్, పైరోసిన్ ఆయిల్ etc. మునిసిపల్ కార్పొరేషన్స్‌కి, గ్రామ పంచాయతీలకి మరియు నగర పంచాయతీలకి సప్లై చేయబడును. డీలర్స్ మరియు మునిసిపల్ కాంట్రాక్టర్స్ సంప్రదించవలసిన నంబరు
9346771599, 8790185234, 9701298656

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325779-All

ఫ్రీ 4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ

మిర్యాలగూడలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

దేవరకొండ : సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ మహిళా ప్రజాప్రతినిధులు

చండూరులో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

- అసెంబ్లీలో మహిళ ప్రజాప్రతినిధులు సబితాఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిపై సీఎం రేవంత్ అనుచిత వ్యాఖ్యలపై నిరసన
- జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణుల ఆందోళనలు
- సీఎం రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మల దహనం

ఆడబిడ్డలకు అవమానంపై ఆందోళనలు

నల్లగొండ రూరల్, ఆగస్టు 1: అసెంబ్లీ సాక్షిగా మహిళా ఎమ్మెల్యేలను కించపర్చిన సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కులు బేషరతుగా మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. జిల్లా కేంద్రంలోని ఎన్‌జీ కళాశాల వద్ద తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట బీఆర్ఎస్ శ్రేణులు నల్ల బ్యానర్‌తో నిరసన తెలిపి సీఎం రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి మహిళ ఎమ్మెల్యేలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల, పట్టణాధ్యక్షులు దేప వెంకట్‌రెడ్డి, బోనగిరి దేవేందర్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ వలీ, ఐసీడీఎస్ మాజీ ఆర్వో మాలె శరణ్యారెడ్డి, కనగల్ మాజీ ఎంపీపీ కరీం పాషా, ఎంబీసీ కులాల జాతీయ నాయకుడు కొండూరు సత్యనారాయణ, నాయకులు సింగం రామ్మోహన్, రవీందర్‌రావు, ఐతగోని యాదయ్య, మారగోని గణేశ్, జమాల్ ఖాద్రీ, యుగేంధర్‌రెడ్డి, రంజిత్ ,జ్యోతి, కొప్పుల విమలమ్మ, మెరుగుగోపి, బడుపుల శంకర్, కృష్ణయ్య, గంజి రాజేందర్, బొమ్మరబోయిన నాగార్జున, వెంకట్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, బొజ్జ వెంకన్న, శ్రీను,మున్నా, బషీర్ పాల్గొన్నారు .

అడ్డుకున్న పోలీసులు

సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసే క్రమంలో బీఆర్ఎస్ నాయకుడు మెరుగు గోపి చేతిలో ఉన్న దిష్టిబొమ్మను పోలీసులు బలవంతంగా లాక్కొని వ్యాన్‌లో వేసే క్రమం స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. పోలీసులు, బీఆర్ఎస్ శ్రేణులు దిష్టిబొమ్మను చేరో వైపు లాగడంతో కొంతభాగం కార్యకర్తల చేతికి రావడంతో నాయకులు ఆ దిష్టిబొమ్మను అక్కడే దహనం చేశారు.

మహిళలకు క్షమాపణ చెప్పాలి

నకిరేకల్ : సీఎం రేవంత్‌రెడ్డి మహిళలకు క్షమాపణలు చెప్పాలని మాజీ జడ్పీటీసీ మాద ధనలక్ష్మీనగేశ్ డిమాండ్ చేశారు. మహిళా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కించపర్చడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నకిరేకల్‌లో ఇందిరాగాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో రామన్నపేట మాజీ ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, నకిరేకల్, కేతేపల్లి మండలాధ్యక్షులు ప్రగడపు నవీన్‌రావు, మారం వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్ పల్లె విజయ్, నాయకులు నడికుడి వెంకటేశ్వర్లు, రాచకొండ వెంకన్న, చౌగోని శంకర్, దైద పరమేశ్, యూసుఫ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ వైఖరి గర్హనీయం : మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్‌రెడ్డి దురహంకారంతో వ్యవహరిస్తున్నారని, వారి వైఖరి గర్హనీయమని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి గురువారం అసెంబ్లీలో మహిళా ఎమ్మెల్యేలను అవమానపర్చడాన్ని నిరసిస్తూ పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయం నుంచి సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను ఊరేగించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా భాస్కర్‌రావు మాట్లాడుతూ మహిళ ఎమ్మెల్యేలు అయిన సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డిని అవమానించిన సీఎం రేవంత్‌రెడ్డి బేషరతుగా క్షమాపణలు చెప్పాలన్నారు. దిష్టిబొమ్మను పార్టీ కార్యాలయం నుంచి ఊరేగింపుగా సాగర్‌రోడ్డు మీదకు తీసుకొచ్చి దగ్ధం చేసేందుకు ప్రయత్నిస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. దాంతో బీఆర్ఎస్ శ్రేణులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ ఆంగోతు లలితా హతీరాంనాయక్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఇలియాస్, మహిళ నాయకురాలు ఎండీ.షహనాజ్‌బేగం, కౌన్సిలర్లు కుర్ర చైతన్య, తిరుమలగిరి స్వర్ణలత, బీఆర్ఎస్ మహిళా విభాగం పట్టణాధ్యక్షురాలు పెండ్యాల పద్మ, కోదాటి రమా, ఎండీ.షోయబ్, వజ్రం, ఆంజనేయరాజు, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

నల్లగొండ డీఎంహెచ్ఓగా శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరణ

నీలగిరి,ఆగస్టు 1 : నల్లగొండ జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిగా డాక్టర్ పుట్ల శ్రీనివాస్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. సిద్దిపేట జిల్లా డీఎంహెచ్ఓగా పని చేస్తున్న శ్రీనివాస్ సాధారణ బదిలీల్లో భాగంగా నల్లగొండకు బదిలీ అయ్యారు. 1998లో మెడికల్ ఆఫీసర్‌గా నియమితులై నారాయణరావుపేటలో పనిచేశారు. అనంతరం 2005లో నిలోఫర్‌లో డీసీహెచ్ విద్యను అభ్యసించి సివిల్ సర్జన్‌గా పదోన్నతి పొంది డీఎంహెచ్ఓగా పనిచేస్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో సమయంలో రాష్ట్ర వైద్యారోగ్యశాఖ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా క్రియాశీలకంగా పనిచేశారు. ఈసందర్భంగా కలెక్టర్ నారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. డీఎంహెచ్ఓ కార్యాలయ అధికారులు, సిబ్బంది శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు నివాళి

మిర్యాలగూడ టౌన్, ఆగస్ట్ 1 : మిర్యాలగూడ మండలంలోని శ్రీనివాస్‌నగర్‌కు చెందిన కేతినేని సాయిదాస్ దశ దిన కర్మ స్థానిక కేఎస్ఎ గార్డెన్స్‌లో గురువారం జరిగింది.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు, తిప్పన విజయసింహారెడ్డి పాల్గొని సాయిదాస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి వెంట దామరచర్ల మాజీ జడ్పీటీసీ అంగోతు లలితాహతీరాంనాయక్, బోగవెల్లి వెంకటరమణచౌదరి ఉన్నారు.

వ్యవసాయ మోటర్ల కేబుల్ చోరీ

చిట్యాల, ఆగస్టు 1 : మండలంలోని గుండ్రాంపల్లిలో బుధవారం రాత్రి దాదాపు 40 వ్యవసాయ బావుల వద్ద వ్యవసాయ మోటర్లకు సంబంధించిన కేబుల్ వైర్లను దొంగలు ఎత్తుకెళ్లారు. గతంలో కూడ ఇలా పలుమార్లు దొంగతనాలు జరిగినట్లు బాధితులు తెలిపారు. దొంగలను గుర్తించి మరోసారి ఇలా జరుగకుండా చూడాలని వారు కోరారు. ఈ మేరకు బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తుల నర్సింహ ఆధ్వర్యంలో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పంచాయతీ కార్యదర్శుల బదిలీలు

నల్లగొండ రూరల్, ఆగస్టు 1: మండలంలో 12 మంది పంచాయతీ కార్యదర్శుల బదిలీలు అయ్యారు. అనంతారం పంచాయతీ కార్యదర్శిని అన్నారెడ్డిగూడేనికి, కంచనపల్లి కార్యదర్శి రేహాన బేగాన్ని పాతూరుకు, అన్నారెడ్డి గూడెంలో పనిచేసిన రేణుకను చిన్నసూరారకు బదిలీ చేశారు. అలాగే జీ చెన్నారం –ఎస్‌కే మహమూద్ షారూక్, అనంతారం–పి.ఆశ, ఖుదావాన్‌పూర్–జాన కీరాములు, గుండ్లపల్లి– పి.ప్రియాంక, కంచనపల్లి– స్వరూప, చందనపల్లి– ఉషశ్రీ, ఖాజీ రామారం– రాజేశ్వరి, దండంపల్లి–పుష్ప, పెద్ద సూరారం– అనిల్ కుమార్ నియమితులయ్యారు. వీరంతా గురువారం విధుల్లో చేరారు.

పొట్ట మధు, తులసీరాం పాల్గొన్నారు.

చండూరులో..

గట్టుప్పల్(చండూరు) : అసెంబ్లీలో మహిళా ప్రజా ప్రతినిధులపై సీఎం రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చండూర్‌లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. సీఎం మహిళా ప్రజాప్రతినిధికి బహిరంగగా క్షమాపణ చెప్పాలని డిమా ండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తోకల వెంకన్న, కోడి వెంకన్న, అన్నెపర్తి శేఖర్, గుంటి వెంకటేశం, బొడ్డు సతీశ్ కుమార్ పాల్గొన్నారు.

హాలియాలో..

హాలియా : హాలియా ప్రధాన సెంటర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో ఉండి మహిళలను అగౌరవ పర్చడం సరైనది కాదు అన్నారు. బీఆర్ఎస్ మహిళా కార్యకర్త ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను చెప్పుతో కొట్టి నిరసన తెలిపారు.

కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య, రవినాయక్, పట్టణాధ్యక్షుడు వడ్డె సతీశ్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, మార్కెట్ డైరెక్టర్ రాజేశ్ నాయక్, సురభీ రాంబాబు, దొరేపల్లి వెంకన్న, సుశీల్ నాయక్, సైదాచారి, బొమ్మిశెట్టి ఆంజనేయులు పాల్గొన్నారు.

నకిరేకల్ : ధర్నా చేస్తున్న మాజీ జడ్పీటీసీ మాద ధనలక్ష్మి, మాజీ ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్

హాలియాలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మిర్యాలగూడ : సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను ఊరేగిస్తున్న మహిళలు, బీఆర్ఎస్ నాయకులు

సీత్యాతండాలో తీజ్ వేడుకలు

తీజ్ వేడుకల్లో పాల్గొన్న గిరిజనులు

మిర్యాలగూడ, ఆగస్టు 1: మండలంలోని సీత్యాతండాలో బంజారా సంఘం అధ్యక్షుడు ధనావత్ చిట్టిబాబునాయక్ ఆధ్వర్యంలో తీజ్ పండుగను గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గిరిజనులు యువతులు, ధనావత్ సామనాయక్, ధనావత్ బీమానాయక్, రంగా, నర్సింహ, కిషన్, సక్క, హాతీరాం, లచ్చు, రవి పాల్గొన్నారు.

డ్రైవర్‌కు ఆర్థిక సాయం

నిడమనూరు, ఆగస్టు 1 : మండలంలోని బొక్కమంతల పహాడ్ గ్రామానికి చెందిన డ్రైవర్ ధర్మారపు మనోహర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. దాంతో మిర్యాలగూడ డీసీఎం అడ్డా డ్రైవర్లు రూ.20 వేలు 50 కిలోల బియ్యాన్ని గురువారం నిడమనూరు ఎస్ఐ. గోపాల్‌రావు చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో డ్రైవర్లు గిరి, కృష్ణ, దుర్గ, సలీం, సతీశ్, నాగయ్య తదితరులున్నారు.

పండ్ల మొక్కల పరిశీలన

కట్టంగూర్, ఆగస్టు 1 : మండలంలోని మునుకుంట్లలో ఎవెన్యూ ప్లాంటేషన్, ఈదులూరులో హార్టికల్చర్ ప్లాంటేషన్‌లో భాగంగా నాటిన పండ్ల మొక్కలను నకిరేకల్ క్లస్టర్ ఏపీడీ నర్సింగ్‌రావు పరిశీలించి మాట్లాడారు. రైతులు ఉద్యాన పంటలు పండించేందుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. రైతులు పండ్ల తోటల పెంపకంపట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఓ కడెం రాంమోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

ఏఎన్ఎంల ముందస్తు అరెస్ట్

పోలీస్ స్టేషన్‌లో నిరసన తెలుపుతున్న రెండో ఏఎన్ఎంలు

నిడమనూరు, ఆగస్టు 1: వైద్యారోగ్య శాఖలో పనిచేస్తున్న రెండో ఏఎన్ఎంలకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఇచ్చిన ధర్నా పిలుపు మేరకు నిడమనూరులో ఏఎన్ఎంలను గురువారం ముందస్తు అరెస్ట్ చేశారు. ఏఎన్ఎం లు హైదబాద్‌కు వెళ్లకుండా తెల్లవారు జామునే పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు గన్నెపాక సుమలత పోలె యూనిక్, సుచిత్ర, మమత, పద్మ, మంజుల, రోజా, అనురాధ తదితరులున్నారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసుల్లో 13 మందికి జరిమానా

నిడమనూరు, ఆగస్టు 1: డ్రంకెన్‌డ్రైవ్‌లో పట్టుబడిన 13 మందికి జరిమానా విధిస్తూ నిడమనూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఇన్‌చార్జి జడ్జి అపూర్వరావు గురువారం తీర్పు చెప్పారు. కోర్టు లైజన్ అధికారి షేక్ అలీ అహ్మద్ తెలిపిన వివరాల ప్రకారం.. ఇటీవల త్రిపురారం, విజయపురి, తిరుమలగిరి (సాగర్) పోలీస్ స్టేషన్ల పరిధిలో డ్రంకెన్‌డ్రైవ్ కింద 13 మంది పై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చారు. విచారించిన జడ్జి నిందితులకు రూ.17 వేలు జరిమానా ఖరారు చేశారు. అలాగే తిరుమలగిరి(సాగర్) పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ కేసును లోక్ అదాలత్ లో పరిష్కరించారు.

'విద్యార్థుల హాజరుశాతం పెంచాలి'

చందంపేట, ఆగస్టు 1 : ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం పెంచే దిశగా ప్రధానోపాధ్యాయులు చొరవ తీసుకోవాలని మండల నోడల్ అధికారి చందర్‌నాయక్ సూచించారు. స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన కాంప్లెక్స్ సమావేశంలో ఆయన పాల్గొని పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ సామ్యనాయక్, హెచ్ఎంలు పాల్గొన్నారు.

మృతి చెందిన నెమలి అప్పగింత

నల్లగొండ సిటీ, ఆగస్ట్ 1: పట్టణంలోని నందిహిల్స్ కాలనీలో నెమలి మృతి చెందడంతో గురువారం ఉదయం వాకర్స్‌కు కనిపించడంతో వారు ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. దాంతో అధికారులు చనిపోయిన నెమలిని స్వాధీనం చేసుకున్నారు. కార్యక్రమంలో వాకర్స్ వంగాల అనిల్‌రెడ్డి ,శంకర్‌రెడ్డి,వెంకట్‌రెడ్డి నవీన్, రామకృష్ణ వెంకన్న ఉన్నారు.

తల్లి పాల వారోత్సవాలు షురూ

నీలగిరి, ఆగస్టు 1: ముర్రుపాలతో శిశువుకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ బొడ్డుపల్లి లక్ష్మి అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గురువారం పట్టణంలోని సావర్కర్‌నగర్‌లోని దయానంద్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన ర్యాలీలో ఆమె పాల్గొన్నారు. అనంతరం గర్భిణులు, బాలింతలకు తల్లిపాలపై అవగాహన కల్పించారు.

- తిరుమలగిరి(సాగర్): మండలంలోని సీత్లాతండా అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఏఎన్ఎం కె.సరిత, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.
- మిర్యాలగూడ : మండలంలోని ఆలగడప సెక్టార్‌లోని రాయినిపాలెం అంగన్‌వాడీ కేంద్